క్లుప్తంగా

గోమాతకు అంత్యక్రియలు



సుభాష్‌నగర్: నగరంలోని చంద్రశేఖర్ కాలనీ లోగల కమ్యూనిటీహాల్ వద్ద గురువారం మృతి చెందిన గోమాతకు విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి దాత్రిక రమేష్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. గోవు మృతి చెందినట్లు విషయం తెలుసుకున్న దాత్రిక రమేష్ అక్కడికి చేరుకుని దుబ్బ ప్రాంతంలోగల వైకుంఠధామ సమీపంలో అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో హిందూ వాహిని, బీజేపీ నాయకులు పంచరెడ్డి శ్రీధర్, రణధీర్, మను, నరేష్ గౌడ్, హరికృష్ణ, రాజు, బంటి నాయక్, భాస్కర్, రాజశేఖర్, గో సేవకులు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు దరఖాస్తు గడువు పొడిగింపు

నిజామాబాద్ అర్బన్: పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి దరఖాస్తు గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ కుమార్ తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

మణిపూర్ ఘటన దారుణం



నిజామాబాద్ సిటీ: మణిపూర్‌లో క్రైస్తవ మహిళలపై జరిగిన ఘటనకు నిరసనగా నిజామాబాద్‌లో గురువారం తెలంగాణ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ జాన్సన్, ప్రధాన కార్యదర్శి జకరయ్య ఆనంద్, సీఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవ జార్జ్, మాణిక్యం, నిజామాబాద్ జిల్లా ఏపీసీ అధ్యక్షుడు వైఆర్ డేవిడ్, జోసఫ్, పురుషోత్తం, పెరేస్ ఆశీర్వాదం, జాన్ సమూయేలు, చక్కని, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

'పాలకంకులు' పుస్తకావిష్కరణ



నిజామాబాద్ సిటీ: జిల్లాకు చెందిన యువ కవయిత్రి మాదస్తు ప్రణవి రచించిన 'పాలకంకులు' పుస్తకాన్ని ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి, రచయిత సుద్దాల అశోక్‌తేజ గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కొత్తతరం కవయిత్రులను ప్రోత్సహించే ఉద్దేశంతో తొలిపుస్తకాలను ముద్రించి ఇస్తున్న సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రణవికి 300 పుస్తకాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి చెన్నయ్య, ట్రస్టు సభ్యులు సీనారె కుమార్తెలు గంగ యమున సరస్వతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



విజయ్ సారథి, బోధన్ ఏసీపీ

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ఏసీపీగా పని చేస్తున్న కిరణ్‌కుమార్ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో నూతన ఏసీపీగా విజయ్ సారథి గురువారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సీఐతో పాటు సిబ్బంది స్వాగతం పలికారు.

కిసాన్ సమ్మాన్ నిధి యోజన నిధులు విడుదల

వర్ని(మోస్రా): కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద గురువారం రైతు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. నిధులు విడుదలకు సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని రైతులకు వినిపించేందుకు స్థానిక బీజేపీ నాయకులు ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, నూతల శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, శంకర్, సుదర్శన్ గౌడ్, భూపాల్ రెడ్డి, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలిలో రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ప్రధాని మోదీ విడుదల సందర్భంగా ప్రత్యక్ష ప్రసారాన్ని స్క్రీన్‌పై ప్రదర్శించారు. శాస్త్రవేత్తలు ఎం. శ్వేత, ఎం.సురేష్, విజయ్ కుమార్, బి.శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎటు చూసినా నీరే!



ఆహార ప్యాకెట్లు ఇస్తున్న మాజీ మేయర్ సంజయ్

- 24 గంటలూ అందుబాటులో కంట్రోల్ రూమ్ నంబర్ 08462-221001

సాక్షి, నెట్‌వర్క్: భారీ వర్షానికి నగరంతో పాటు రూరల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాలగణేష్‌గుప్తా, నగర కమిషనర్ మంద మకరందు, మాణిక్‌బండార్ వద్ద జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పర్యటించారు. పూలాంగ్ వాగు పెద్ద ఎత్తున ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ముంపు బాధితులను ఆదుకునేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మన్సిపల్ కార్యాలయంలో 24 గంటలూ అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.



రేడియో స్టేషన్ ప్రాంతంలో వరద నీటిలో ఇళ్లు



నగరంలో ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు



గడ్కోల్‌లో ఇండ్లకు ఆనుకొని పారుతున్న కప్పలవాగు



నిరాశ్రయులకు భోజనం అందిస్తున్న ఎన్జీవో సంఘం ప్రతినిధులు



ఆస్పత్రిలో రోగుల సహాయకులకు భోజనం వడ్డిస్తూ..



దుబ్బా చౌరస్తా నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో కల్వర్టుపై నీటి ప్రవాహంతో నిలిపివేసిన రాకపోకలు



నిజామాబాద్ రూరల్ మండలం కేశాపూర్‌లో మునిగిన పొలాలు



మోపాల్: న్యాల్‌కల్ మాసాని చెరువు నుంచి నీటి విడుదల..



మోపాల్: అమ్రాబాద్ వెళ్లే రహదారి వద్ద పోలీసుల నిఘా



డిచ్‌పల్లి: మూసేసిన సుద్దులం రోడ్డు



నిండుకుండలా ఖిల్లా డిచ్‌పల్లి చెరువు



అలుగు పారుతున్న సిరికొండ బొద్దు మామిడి చెరువు



ధర్పల్లి: దీబీ తండాలో నీట మునిగిన పంట పొలాలు



మాధవనగర్ సాయిబాబా ఆలయంలోకి వచ్చిన వరద నీరు



జక్రాన్‌పల్లి: ప్రవహిస్తున్న పడకల్ పెద్ద చెరువు



ఇందల్వాయి: మేఘ్యానాయక్ తండాలో నీట మునిగిన వరి పంట



ధర్పల్లి: అలుగు పారుతున్న ధర్పల్లి ఊర చెరువు

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి

తెయూ (డిచ్‌పల్లి): తమిళనాడు రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగానే అన్ని రాష్ట్రాల్లో బీసీ సామాజిక వర్గానికి 47 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ల కేటాయింపు, అమలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, కొన్ని సంస్థలు బీసీ సామాజిక వర్గాల పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అన్ని రాష్ట్రాలు కూడా బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలని కోరారు. ఇప్పటికే దేశంలో బీసీలకు రిజర్వేషన్లు అమలుపర్చని న్యాయస్థానాల్లో, రాజ్యసభ, శాసనమండలి రాజకీయ రిజర్వేషన్లు కూడా వర్తింపజేసి అందరికి న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, సెక్రటరీ నరేష్, ప్రశాంత్, గణేష్, సూర్యభాయ్, యాదగిరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ

రైతుల సంక్షేమానికి కేంద్రం ప్రాధాన్యత



ప్రధాని ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు



మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

సుభాష్‌నగర్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వారి సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని కోటగల్లిలోగల నిజామాబాద్ సొసైటీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ సమావేశాన్ని వారు వీక్షించారు. ప్రధాని గోల్డ్ యూరియాను రైతులకు అంకితం చేశారని తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి ఎకరానికి ఏడాదికి రూ.6 వేలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్నారు. కిసాన్ మోర్చా నాయకులు భరత్ భూషణ్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, వినోద్‌రెడ్డి, పంచరెడ్డి శ్రీధర్, వినోద్‌కుమార్, ప్రభాకర్, భాస్కర్‌రెడ్డి, ఆశిష్ పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంతో ప్రయోజనం

నిజామాబాద్‌అర్బన్: నూతన విద్యా విధానం వలన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం అని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం అమల్లోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా గురువారం కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న 1250 విద్యాలయాలలో నిపుణ్ భారత్‌లో భాగంగా ఎన్‌సీఈఆర్‌టీ ద్వారా నిర్దారించిన అభ్యాసన ఫలితాలను సాధించడానికి పటిష్టమైన బోధన విధానంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కేంద్రీయ విద్యాలయాలలో పటిష్టమైన మౌలిక సదుపాయాలతో పాటు, ఎన్‌సీసీ, యోగ, స్కౌట్స్ గైడ్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సమావేశంలో డైట్ కళాశాల నిజామాబాద్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు

లిఫ్ట్ పనులకు నిధులు మంజూరు

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో నికాల్‌పూర్ ఎత్తిపోతలకు ప్రభుత్వం రూ.1.40 కోట్లు మంజూరు చేసినట్లు సర్పంచ్ గడ్డం కల్పన రాజు తెలిపారు. ఈ నిధులతో లిఫ్టుకు మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. అలాగే వెంకటేశ్వర స్వామీ ఆలయ ప్రహరీకి రూ.10లక్షలు, వీడీసీ భవన నిర్మాణానికి రూ.10లక్షలు, మైనార్టీ కమ్యునిటీ హాల్ కోసం రూ.5లక్షలు, అదే విధంగా నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.45లక్షలు కూడా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కృషితో మంజూరైనట్లు పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): భారీ వర్షాల కారణంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు కలెక్టర్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, జలవనరులశాఖ, తహసీల్దార్లతో సమీక్షిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండేలా కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిరికొండ మండలం మైలారం, భీంగల్ వెళ్లే రోడ్డు, తూంపల్లి నుంచి పాకాల వెళ్లే రోడ్డుపై, కాలూర్ వెళ్లే రోడ్డుపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని, ఎఫ్‌డీఆర్‌కు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. వెంగళ్‌పాడ్, గౌరారం, వాడి, గడ్కోల్ వెళ్లే రోడ్లపై బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. సిరికొండలో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరిందని, భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు ఏర్పడకుండా కల్వర్టు నిర్మిస్తామని పేర్కొన్నారు. తెగిపోయిన జక్రాన్‌పల్లి నుంచి తొర్లికొండ వెళ్లే రోడ్డును వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరమ్మతులు చేపడుతామన్నారు. ప్రాణనష్టం జరగకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గురుకుల కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవీలత ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులే దరఖాస్తుల చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. 2023లో ఎస్సెస్సీ పరీక్షల్లో సాధించిన జీపీఏ మెరిట్ ఆధారంగా బాలికలను ఎంపిక చేస్తామన్నారు. మెరిట్ జాబితాలో ఉన్న బాలికలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొచ్చి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. జూలై 29వ తేదీ నాటికి తక్షణ ప్రవేశాలు పూర్తి చేస్తామని, ఆసక్తి కలిగిన బాలికలు శనివారం నాటికి కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

విద్యుత్ శాఖకు రూ.15 లక్షల నష్టం

- అంచనా వేసిన అధికారులు



నగరంలో నీట మునిగిన వినాయక్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్

నిజామాబాద్‌నాగారం: భారీ వర్షాలతో విద్యుత్‌శాఖకు జిల్లా వ్యాప్తంగా రూ.15 లక్షల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వర్షాలతో పలు సబ్‌స్టేషన్‌లల్లో వరద నీరు నిలిచింది. 11కేవీ, ఎల్‌టీ లైన్ల వైర్లు, స్తంభాలు ధ్వంసం అయ్యాయి. నగరంలో డీ-4 సబ్‌స్టేషన్‌ను వరద నీరు ముంచెత్తింది. విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రవీందర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. వర్షాలతో పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు, స్తంభాలు ధ్వంసం అయ్యాయి. వేల్పూర్ మండలంలో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం అయ్యాయి. సిరికొండ సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు రావడంతో తాత్కాలికంగా కరెంట్ సరఫరా నిలిచిపోయింది. వరద ప్రవాహం తగ్గిన తర్వాత కరెంట్ పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ డివిజన్ పరిధిలో మూడు 11కేవీ స్తంభాలు, 70 ఎల్‌టీ స్తంభాలు ధ్వంసమయ్యాయి.

కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ ఆర్‌ఎం



కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ ఆర్‌ఎం

ఖలీల్‌వాడి: జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును నిజామాబాద్ ఆర్టీసీ ఆర్‌ఎం జానీరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజుల కిందట జానీరెడ్డి ఆర్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన వెంట డిప్యూటీ ఆర్‌ఎం (మెకానికల్) శంకర్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,050	వెండి (కిలో)	77,600
22 క్యారెట్స్	56,286	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	700

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	120	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	90
జీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
జిర్నినుకాయ	60	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	50	70
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	60	80			

- ఇందూరు

నిబంధన తొలగించాలి

డిచ్‌పల్లి: వీఆర్‌ఏల న్యాయం కోసం 61 ఏళ్ల నిబంధనను తొలగించి వారి వారసులకు న్యాయం చేయాలని మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నీరడి గంగాధర్, దండు సూర్యరాజ్ కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ఇన్నాళ్లుగా తామంతా విధులు నిర్వర్తించినప్పటికీ తమకు సరైన న్యాయం జరగడం లేదన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు)- 10.25,1.20,4.15 7.15,10.15
స్క్రీన్-2	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-1.10,4.25,10.40 బేబి-2023(తెలుగు)-7.35
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు) - 1.20 ఓపెన్‌హైమర్ (ఇంగ్లీష్) - 4.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు)-11.00,1.55,4.50 7.45,10.40
స్క్రీన్-2	బ్రో(తెలుగు)-10.00 12.55 3.50 6.45 9.40
స్క్రీన్-3	రాఖీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50 బార్బీ(ఇంగ్లీష్)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10 6.30 ఓపెన్‌హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00
దేవి	మహావీరుడు (తెలుగు)
నటరాజ్	హత్య (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి